# పత్రికా ప్రకటన

తేది.03.07.2017.

## కళాశాల నుండి అదృశ్యమైన మైనర్ బాలికలు సురక్షితం

### ఫిర్యాదు అందుకున్న 12 గంటలలోపే చేధించిన పోలీసులు

ది.02.07.2017న సూర్యారావు పేట పరిధిలోని బిషప్ అజరయ్యా కళాశాల మరియు బాలికల వసతీ గృహం వార్డెన్ సూర్యారావు పేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి వారి బాలికల వసతీ గృహం నందు ఉంటున్న నలుగురు బాలికలు ది.01.07.2017 సాయంత్రం నుండి కనిపించుట లేదని ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరిగింది.

కేసు నమోదు చేసుకున్న సూర్యారావుపేట పోలీసులు ఏ.సి.పి.సౌత్ శ్రీ శ్రీనివాస్ గారు మరియు ఏ.సి.పి.నార్త్ శ్రీమతి శ్రావణి గార్ల ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ శ్రీ వినయ్‌మోహన్‌గారు, ఎస్.ఐ షరీఫ్ గారు మరియు వారి సిబ్బందితో దర్యాప్తు చేయడం ప్రారంభించారు. దర్యాప్తులో బాగంగా సూరారావు పేట పోలీసులు బాలికల వసతీ గృహం వార్డెన్ మరియు కళాశాల ప్రిన్సిపల్ వారి వద్ద నుండి వివరాలను సేకరించి దర్యాప్తును ప్రారంభించారు. ఈ క్రమంలో పోలీసు వారికి వచ్చిన సమాచారంతో సదరు మైనర్ బాలికలు బస్సులో విశాఖపట్నం వెళుతున్నారని తెలియడంతో వెంటనే విశాఖపట్నం పోలీసులకు సమాచారం ఇచ్చి వారి సహాయంతో కేవలం ఫిర్యాదు అందిన 12 గంటలలోపే మైనర్ బాలికలను సురక్షితంగా అదుపులోనికి తీసుకోవడం జరిగింది. అదుపులోనికి తీసుకున్న మైనర్ బాలికలను వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే.... వీరిలో ఒక మైనర్ బాలికలు కళాశాలలో అనుమతి లేకుండా సెల్‌ఫోను మాట్లాడుతుందని వార్డెన్ మందలించారని మరియు తల్లిదండ్రులు కొడతారన్న అన్న భయంతో వెళ్ళిపోయినట్లు తేలింది.

నగర ప్రజలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు వసతీ గృహల నిర్వహాకులకు పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా.. యుక్త వయస్సులో (మైనర్లు) ఉన్న బాలికలు చిన్న చిన్న తప్పులకే క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ విధంగానే సదరు మైనర్ బాలికలు వెళ్ళిపోయారు. కళాశాల మరియు వసతీ గృహల నిర్వహాకులు విధిగా వసతీ గృహంలో ఉంటున్న వారిపై ప్రత్యేకమైన శ్రద్ధతీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా వారి వారి పిల్లలలో వచ్చే మార్పులను గమనిస్తూ ఉండాలి. వారి పిల్లల బాగోగుల గురించి ఉపాధ్యాయులను మరియు వసతీ గృహల నిర్వహాకులను ఆరా తీయాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు వసతీ గృహల నిర్వహాకులు పిల్లల మనోబావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలి.

మైనర్ బాలికల మిస్సింగ్ కేసును చేధించడంలో కీలకంగా వ్యవహరించిన సూర్యారావు పేట పి.యస్. ఎస్.ఐ.షరీఫ్ గారిని, పి.సి. గాబ్రియల్ మరియు మహిళా పి.సి. బషీరాలను అధికారులు అభినందించి నగదు రివార్డులను అందించారు.

---xx---